# కన్నైనా... కన్నైనా... కథ



**జానకి రాజ్**

ఆర్య పుత్రులకు...

నీ 'మరువంపు మొలక' చెవినవేయు శుభవార్త!

గత పదిహేను రోజులుగా మొగుడూ, ముద్దులూ దగ్గర్లేక...

వెర్రిపీనుగలా

ఎదుర్చాపుల్తో...

కళ్ళూ...

ఒళ్ళూ... గుల్ల చేస్కుంటున్నందుకు మెచ్చి... రెచ్చిపోయి ఎవడో రసిక సన్నాసి...

'ప్రియే,

సూపర్ సెక్సీ ఫిగరే,

మదిని మధూచ్ఛిష్టము గావించిన

మధు పటలము నీవు!

మధుమేహం సోకని

మధులిహము నేను!' అంటూ చాంతాడంత... ముదనష్టపు కవిత రాసి మాడు పగల గొట్టాడు!

పిచ్చోడా... ఇదేదో ఉత్తుత్తినే అనుకోకు...

అట్లే చూస్తే నీకంటే వీడే నయంఅన్పిస్తోంది!...

మరి కష్టకాలంలో ఆదుకుంటానంటే కాదనేదెలా?

కాబట్టి...

పెట్టేబేడా ముందేసుక్కూర్చుని సర్దుతున్నా...

లేచిపోతే పోవచ్చు... వెతికే ప్రయత్నం చేసేవ్ విరిగిపోవచ్చు...

లేకపోతే ఏంటబ్బా... దగ్గర్లేవు కాబట్టి బట్టకడుతున్నావింకా! నడ్డి విర్చి... పుచ్చొంకాయని విసిరేట్టు వీదిలోకి విసిరేసే పెళ్ళాం అక్కుపక్షి లేక నీ...

నీకు బుద్ధుందా? అసల్లదుందా?

నువ్వంటే... రాజమహల్లా ఉండే ఈబుజ్జి కొంప...నీ విరహంతో 'భూత్' బంగ్లాలాతయారైంది!

ఆఫ్కోర్స్... అందులో పెద్ద ప్రేతం నీ పెళ్ళామే అనుకో.

నీ అంత అవకాశవాదివి నువ్వే...ఔన్లే నీదీ పగపుటకేగా!

అవసరం నీదైనప్పుడు

'స్మృతా భవతి తాపాయ

దృష్టాచోన్మాదకారిణీ

స్పృష్టా భవతి మోహాయ....' అంటావు.

ఇంకా మాట్లాడ్తే...

'నామృతం నవిషం కించిదేకాం ముక్త్వానితంబినీమ్'... అని నీ స్పష్టమైందంతా నిర్మోహ మాటంగా చేసుకుంటావు.!

అటు ఊహల ఎవరెస్ట్ మీదికి ఎగరేసి....

ఇటు సుఖాల పసిఫిక్‌లో నిర్దాక్షిణ్యంగా ముంచేస్తావు.

నువ్వు ఇక్కడలేవని తెల్సి... ఇది విప్రలంబమని ఎరిగీ...

ఇకిలిస్తూ వెకబుచేసే ఈ డబుల్ బెడ్ కాణ్ణుంచీ... నీ సమక్షంలో శృంగారోద్దీపనమై, సరసాల కురుక్షేత్రమై కువకువలాడే కిచెన్ దాకా.... నా ప్రాణాలు తోడేస్తున్నాయి.

ఇన్నాళ్ళ అనుబంధంలో...

నాకోటర్థం అయ్యేదికాదు.

నేను నీ కలవాటో...

నువ్వే నా కలవాటో?

కానీ ఇప్పుడర్థం అయిందిలే....

నేను నిన్నల్లుకున్న ప్రణయవల్లరి నని.

నీకీ విష్యం ఎప్పుడో తెల్సుకదూ...

నీతో విసుగేసి నేను వీరంగం వేస్తుంటే నువ్వు మాత్రం కడుపులో చల్లకదలకుండా... ముచ్చు మొహంతో కూర్చుని కిచకిచ మంటూండే వాడివి.

పిచ్చి మొహాన్ని... నాకేం తెల్సుమరి?

ఎంతైనా ఈడ్చి తంతే అదృష్టంలో పీకల్లోతు మునిగిన వాడివి.

లేపోతే.... ఎందరికి దొరికేను.

తోడిరాగమై... రూపకతాళమై 'నినువినా సుఖముగాన...' అంటూ బెక్కుతూ కాలుగాలిన పిల్లికూనల్లా తిరిగే నాలాంటి పెళ్ళాలు...

ద గ్రేట్ పిచ్చిమొహాలు.

ఒక్కసారి... నీ ఈ మనోజ్ఞ శృంగాల్ని చూడు... 'ప్చ్... మా వాడేడీ... మార్దంగికుడేడ'ని సణుగుతున్నాయి!

ఏయ్... ఎంత ఎచ్చి, పిచ్చి, బరితెగించిన బుచ్చి పోలికనుకుంటున్నావా?

అసలే నాకున్న ఒక్కగానొక్కడివి... నీగ్గాక నా వయసు గోలింకెవరికి విన్పించనూ?

అయినా నువ్వు సగటు ఇండియన్ భర్తలా నీచాతి నీచ నికృష్టాధముడివి కాదులే... ఐనో...

నువ్వే చెప్పు నాపోలిక్కి తలాతోకా లేకుంటే నేం... వీర సెక్సీగా లేదు?

ఇందాక చెప్పినట్టు... అలవాటైన నీకోసం ఒంట్లోని ప్రతి అణువూ...

బుభుక్షువూ,


పిపాసువూ... అయికూర్చున్నాయి.

నువ్వురావడం తరువాయి... భయంకరంగా 'రేపే'నన్న మాట... సో... జర భద్రం మొగుడో!...

మొన్నా మధ్య ఆఫీసు లంచవర్లో...

"మీ ఆయనకేంటే హెవీ వెయిట్‌ఛాంపియన్లా... బాడీ! అయిసు చేసిపారేసే చూపుల వాడీ ..." అంటూ ముక్త కంఠాల్లో పరవశించారు మా మంద.

'నువ్వనలింతకీ ఎవరికి మొగుడివిరా




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

రాజశేఖరా?' అన్పించకపోలేదనుకో ఓ క్షణం.

ఏం చేస్తాం 'పర్సనల్ టాక్' కదా అని నోరు జారి ఫింగరింగనీ, బ్రెస్ట్‌బోయని అనేసినందుకు శిక్ష!

సరే చావనీ... అనుకున్నా, నిన్నెవరైనా సరే... చివరికి నోటి మాటల్లో రెలిష్ చేసినా నాకు ఖుస్సు మంటుంది!

ఎందుకంటే...

ఐ లవ్యూ... మోర్ అండ్ మోర్... దాన్ ఐకెన్ సే... 'నువ్వు నేను చచ్చేవరకూ నా ఒక్కదానికే చెందిన అనుభూతివీ, ఆనందానివీ, అనురాగానివీ!' అంతే.

చూడూ ఒద్దనుకున్నా నా కంట్లో నీరూర్తోంది!

ఒకప్పుడు...

నీ ప్రేమలో బొక్కబోర్లా పడిపోయి సర్వస్వం రాలగొట్టుకోక ముందు... తిక్కనాంచారి... బైపులో నేను అల్లరి చిల్లరగా ఎగుర్తూండేప్పుడు... సర్దార్కూడా భయపట్టం చేతయ్యేది కాదు!

మరిప్పుడేంటిలా... ఒక్కక్షణం నువ్వు లేకపోత మనసంతా గుబులుగా...

చీకటిగా...

ఘోరాతి ఘోరంగా అన్పిస్తూంటుంది!

నిజానికిట్లాంటప్పుడే నిన్ను పట్టుకు చావ చితకదన్నాలన్పిస్తుంది కూడ.

అలనాడు...

"నీకునే జన్నియవట్టి యుంటి నెలజవ్వన మంతయు నేటిదాకా..." అంటూ నీ వెంటపడి నిన్ను పీక్కుతినీ, పీకనొక్కి పెళ్ళాడింది మొదలు...

ఈనాటి దాకా నిన్నొదిలి నేనసలొక్కరోజున్నానా అంట?

'అదసలే వెర్రిమేళం... ఇంటికాడ ఉందో, ఉరేసుకుందో' అన్న కన్సర్న్ లేదు, కొత్తిమీర కట్టా లేదు.

నువ్వెంతటి దుర్మార్గుడివంటే... నిజ్జంగా నీదసలు బుర్రేనా... అనీ...

రా చెప్తాను... దాన్పేత ముత్తుస్వామి దీక్షితార్ వారి కీర్తన పాడించకపోతే!

నీకోసం బెంగెట్టేసుకున్న వాట్లని ప్రియమారా పది లక్షల ముద్దులు పెట్టేస్కో...

భయపడకు ఏం అనన్లే.

ఇదివరకూ ఇలాగే ఓసారి నువ్వంటే నాకెందు కింత పిచ్చని నెత్తి చితగ్గొట్టుకున్నా...

నిన్న హఠాత్తుగా... అర్థరాత్రి నీ వియోగంతో కాల్చుకుతింటూన్న నా మనసుకి ఈ మంచం మీద జ్ఞానోదయం ఐంది.

'స్వేచ్ఛ లేనిచోట ప్రేమలేదుట.' ఎప్పుడో బుద్ధి కుదిర్నప్పుడు చదివిన తత్వదర్శనంలోని ఉవాచ.

ఏ విషయాన్ని ఎంత లోతుగా చీల్చి చెండాడినా సరే... నీ మెల్టింగ్ పాయింటూ, బాయిలింగ్ పాయింటూ కన్కుందామని, నా అనుభూతుల్ని ఎంత వక్రీకరించినా సరే... చివరికి నీ ప్రతిస్పందన నా మనసుకి ట్రూకాపీలా ఉంటుందదేం చిత్రమో?

మనిద్దరం కొన్ని సంచరీల వెనక పుట్టుంటే... 'జాన్‌డన్' కాళ్ళూ గడ్డం గోకి, రక్కి, మొక్కి మరీ ఓ మెటాఫిజికల్ పోయమ్ రాయించుండేదాన్ని...

నీమీదా... నా మీదా!

అప్పుడు నాలాంటి ప్రణయోన్మాదినులంతా రసాస్వాదనలో వీరవిహారం చేసేవారు.

నిజానికి నువ్వంటే ఇంతపడి చస్తానని ఇన్నాళ్ళూ నాకే తెలీదు.

అందుకే ఈ క్షణం నిన్ను కసిరిందీ... సాధించింది గుర్తుకొచ్చి మనసు వెక్కుతోంది.

నా ఖర్మ కాపోతే...

మువ్వింత హఠాత్తుగా నా వైటల్ స్పార్క్ ఆఫ్ లైఫయిపోవాలా?

త్వరగా... రెక్కలు కట్టుకు రావూ...

నీ ఋణం రాత్రీ పగలూ కిక్కురు మనకుండా తీర్చుకుంటా...

మరి వచ్చేస్తావు కదూ!

పొగలూ.. సెగల్తో

నీ

మధుయష్టిక... ప్రియవాదిక. ✱ ✱

### పాటకు లక్ష




సినిమాల్లో ముఖ్యంగా పాటల సన్నివేశాల్లో హీరో హీరోయిన్లు ఒకే డ్రెస్సు ధరించే రోజులు ఎప్పుడోపోయాయి.

ఒక్క పాటలో డజన్లకొద్దీ డ్రెస్సులు మార్చేసి డ్యూయెట్లు పాడుతుంటారు. ఇటీవల 'అజయ్' అనే హిందీ చిత్రం కోసం జూహీ చావ్లా ఒక పాటలో 17 డ్రెస్సులు మార్చిందట.

దీనికయిన ఖర్చెంతో తెలుసా? లక్ష రూపాయలు! మరి సినిమాల బడ్జెట్ పెరిగిపోతోందంటే పెరగదా!?

మౌర్య.




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్